
ఎంపీ ఈటల రాజేందర్‌తో తిరుపతి యాదవ్, బస్తీ నాయకులు

హనుమాన్ నగర్ బస్తీ సమస్యలు పరిష్కరించండి

ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్ బీజేపీ నాయకుడు ఏనుగుల తిరుపతి యాదవ్ బీజేపీ నాయకులు, హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి బుధవారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను ఆయన నివాసంలో కలిశారు. డివిజన్ పరిధి హనుమాన్‌నగర్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, వీధి దీపాల విషయమై మంగళవారం బస్తీ సంక్షేమ సంఘం నాయకులతో సమావేశం అంశాలను ఎంపీకి వివరించారు. దీనికి స్పందించిన ఈటల హనుమాన్‌నగర్‌లో డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని అందుకు సంబంధించిన ఎస్టిమేషన్లు తయారు చేయాలని జల మండలి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎంపీ బస్తీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న తిరుపతి యాదవ్ సేవలను అభినందించారు.


వివేకానందనగర్‌లో సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న సబీహా బేగం

సీసీ రోడ్డు పనుల పరిశీలన

అల్లాపూర్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీలో కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ సబీహా బేగం బుధవారం పరిశీలించారు. రూ.20లక్షలతో చేపట్టిన ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆమె ఆదేశించారు. పనుల్లో నాణ్యతా లోపాలు లేకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో రోణంకి జగన్నాథం, తుంగం శ్రీనివాస్, రవీందర్, మధుసూదనాచారి, ప్రసాద్ రావు, షణ్ముఖ, స్వామి, కోదండ రావు, యోగిరాజ్ స్వామి పాల్గొన్నారు.

ప్రతీ కాలనీలో సీసీ రోడ్లు నిర్మిస్తాం : వెంకటేశ్‌గౌడ్


పీజేఆర్‌నగర్ లో సీసీరోడ్డు పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్

హైదర్‌నగర్, అక్టోబరు8 (ఆంధ్రజ్యోతి): ప్రజల సౌకర్యార్థం ప్రతీ కాలనీలో సీసీరోడ్లు నిర్మిస్తున్నట్లు కార్పొరేటర్ దొడ్లవెంకటేష్‌గౌడ్ అన్నారు. బుధవారం ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీలో రూ.9.50 లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలతో గడువులోగా సీసీరోడ్డు పనులు పూర్తిచేయాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే ప్రజలు తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో కాలనీ వాసులు రవి, ఆంజనేయులు, నారాయణ, చిన్నరవీందర్‌రెడ్డి, రాజు పాల్గొన్నారు.


రెమెడీ హాస్పిటల్ నుంచి జేఎన్‌టీయూ చౌరస్తా

జాతీయ రహదారిపై ఫుట్‌పాత్ వ్యాపారాలు బంద్

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి) : 'అద్దెకు ఫుట్‌పాత్‌లు..!' శీర్షికతో ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంతో ట్రాఫిక్ పోలీసులతో పాటు మధ్యవర్తుల గుండెల్లో రైళ్లు పరుగెత్తాయి. పక్కా ఆధారాలతో సమాచారం ఎవరిచ్చారు.. డబ్బులు తీసుకుంటున్న వీడియోలు ఏమైనా ఉన్నాయా? అంటూ పోలీస్ వర్గాలతో పాటు రాజకీయంగా కూడా దుమారం రేగింది. అధికారులు దీనిపై ఆరా తీశారు. ఆగమేఘాల మీద కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పీఎస్‌ల పరిధిలో జాతీయ రహదారిపై తోపుడు బండ్లు నిలపకుండా చేశారు. రాందేవ్ రావు హాస్పిటల్ నుంచి కేపీహెచ్‌బీ కమాన్ వరకు తోపుడు బండ్లు నిలపకుండా చేశారు. అలాగే రెమెడీ హాస్పిటల్ నుంచి జేఎన్‌టీయూ చౌరస్తా వరకు జాతీయ రహదారి వెంబడి ఫుట్‌పాత్ వ్యాపారాలను మూసేయించారు. ఇక ఇదే సమయంలో వేలకు వేలు అడిగినప్పుడల్లా ఇచ్చే హాస్పిటల్స్, డయాగ్నోస్టిక్ సెంటర్స్, హోటల్స్, షాపింగ్ మాల్స్, ఇతరత్రా వ్యాపారాలు చేసుకునే వాటి ముందు బైకులు, కార్లు ఫుట్‌పాత్‌తో పాటు రోడ్డుపైన రెండు వరుసలు పార్కింగ్ చేసినా వాటివైపు కన్నెత్తి చూడకపోవడం అనుమానాలకు తావిస్తోంది.


సన్మానిస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు

బీజేపీ మోర్చా అధ్యక్షులకు సన్మానం

హైదర్‌నగర్, అక్టోబరు8(ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్, కూకట్‌పల్లి పార్టు- 2 పాపిరెడ్డినగర్ డివిజన్‌లలో బీజేపీ మోర్చా అధ్యక్షులు బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావును ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన నూతన మోర్చాలను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అందరు కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు వంశీరెడ్డి, బాలుయాదవ్, బీజేపీ నాయకులు భూపాల్‌రెడ్డి, రాజిరెడ్డి, సాయి, నర్సింగ్, గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.


కమలప్రసన్ననగర్‌లో తాగునీటి లీకేజీని పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

తాగునీరు రోడ్డు పాలు!

హైదర్‌నగర్, అక్టోబరు8 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగ్ డివిజన్ కమల ప్రసన్ననగర్ మెయిన్‌రోడ్డులో పది రోజుల నుంచి మంచినీరు వృథాగా పోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని డివిజన్ బీజేపీ అధ్యక్షుడు వంశీరెడ్డి అన్నారు. బుధవారం మంచినీరు లీకవుతున్న ప్రాంతాన్ని నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితమే నీటి వృథాపై అధికారులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోలేదని అన్నారు. ఇలా రోజుల తరబడి తాగునీరు రోడ్డుపై పారుతుండటంతో రోడ్డు బురదమయంగా మారి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారిందన్నారు. ఇప్పటికైనా సమస్య పరిష్కరించకుంటే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

మార్కెట్‌లో మధుర ఫలాలు

- కిలో రూ.100కి పైగా పలుకుతున్న ధర
- సీతాఫలంలో పోషకాలు, ఔషధ గుణాలు ఎక్కువే అంటున్న వైద్యులు


రోడ్లపక్కన గంపల్లో పెట్టి విక్రయిస్తున్న చిరు వ్యాపారులు

బాలానగర్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): మార్కెట్‌లో సీతాఫలాలు సందడి చేస్తున్నాయి. హోల్‌సేల్ వ్యాపారులు నల్గొండ, వికారాబాద్, మెదక్ ప్రాంతాల అడవుల నుంచి తెప్పించి విక్రయిస్తున్నారు. చిరు వ్యాపారులు తోపుడు బండ్లపై కొందరు రోడ్ల పక్కన, రైతు బజార్లలో ఇంకొందరు గంపల్లో పెట్టి విక్రయిస్తున్నారు. కిలో రూ.90 నుంచి 150 వరకు లేదా ఒక్కో కాయ రూ.15 నుంచి రూ.20 చొప్పున అమ్ముతున్నారు. కొందరు మగ్గిన పండ్లు, మరికొందరు పక్వానికి రాని కాయలను విక్రయిస్తున్నారు.


సీతాఫలాలు

ఎన్నో పోషకాలు..

సీతాఫలంలో ఎన్నో పోషకాలు ఔషధగుణాలు ఉన్నాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఈ పండ్లలో రోగ నిరోధక శక్తిని పెంచడంలో దోహదపడే విటమిన్ సి, న్యూరోట్రాన్స్ మీటర్‌కు సహాయపడే విటమిన్ బీ6 అధికంగా ఉంటుందని వారు అంటున్నారు. కెరిటినాయిడ్లు, ఫ్లెవనాయిడ్లు శక్తి వంతమైన యాంటీ ఆక్సిడెంట్లను కల్గి ఉంటుందని ఇది రక్త పోటును నియంత్రిస్తుందని తెలియజేస్తున్నారు. వీటిలో ఫైబర్ అధికంగా ఉండడంతో జీర్ణక్రియను మెరుగు పరచడం.. కేన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుందని నిపుణులు సలహాఇస్తున్నారు. ఇందులోని విటమిన్ ఏ దృష్టిని మెరుగు పరచడంలో దోహద పడుతుంది. దీనిలోని బీ6 విటమిన్ మెదడు పని తీరును మెరుగు పరుస్తుందని వారు సూచిస్తున్నారు.

విద్యార్థులు పట్టుదలతో చదవాలి: రాధికాగుప్తా

కూకట్‌పల్లి, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): ఆర్థికంగా లేకపోయినా పట్టుదలతో చదివి ఉన్నతస్థాయికి చేరుకున్న వారిని ఆదర్శంగా తీసుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు జిల్లా కలెక్టర్ రాధికాగుప్తా అన్నారు. బుధవారం కూకట్‌పల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పాల్గొని పదవతరగతి విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ప్రత్యేక తరగతులు ఎలా జరుగుతున్నాయో వారినడిగి తెలుసుకున్నారు. చదువుకు పేదరికం అడ్డు కాదన్నారు. చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. పది, ఇంటర్, డిగ్రీ, ఏ దశలోనూ చదువును నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. అనంతరం పాఠశాలలో మండల విద్యాధికారుల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుల ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి విజయకుమారితో కలిసి వారు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయిలో మేడ్చల్ జిల్లాను ఉత్తీర్ణతలో ప్రథమస్థానంలో ఉంచేలా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని అదనపు జిల్లా కలెక్టర్ రాధిక గుప్తా ఆదేశించారు. ఉపాధ్యాయులకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తామన్నారు. ఈకార్యక్రమంలో అకాడమీ అధికారి రవీందర్‌రాజు, జిల్లాలోని మండలవిద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.


కూకట్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు దిశానిర్దేశం చేస్తున్న మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధికాగుప్తా

ఇందిరానగర్ బస్తీ సంఘంలో భగ్గుమన్న విభేదాలు

- రాజీనామా చేసిన జనరల్ సెక్రెటరీ, కోశాధికారి
- త్వరలో సంక్షేమ సంఘం ఎన్నికలు నిర్వహించాలనే యోచనలో బస్తీ పెద్దలు

బాలానగర్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ ఇందిరానగర్ బస్తీ సంక్షేమ సంఘంలో విభేదాలు భగ్గుమన్నాయి. సంక్షేమ సంఘం ఎన్నికై రెండేళ్లు పూర్తికాక ముందే సభ్యుల్లో ఐక్యత లోపించింది. సంక్షేమ సంఘం అధ్యక్షుడి ఒంటెద్దు పోకడను సహించలేమని, సంఘంలో తమకు గౌరవం ఇవ్వకుండా సొంత నిర్ణయాలు తీసుకుంటున్నాడని ఆరోపిస్తూ సంక్షేమ సంఘం జనరల్ సెక్రెటరీ అర్జున్, కోశాధికారి రాజులు మూకుమ్మడి రాజీనామా చేయడంతో అధ్యక్షుడు గిరిసాగర్ ఒంటరి వాడయ్యాడు. సంఘంలోని ఇద్దరు ముఖ్య సభ్యులు రాజీనామా చేయడంతో బస్తీ పెద్దలు, ఎన్నికల నిర్వహణ సభ్యులు ఈ విషయమై చర్చించి అధ్యక్షుడిని కూడా రాజీనామా చేయించి బాడీని డిసాల్వ్ చేయాలని సూచించినట్లు సమాచారం.

రాజీనామా చేసేందుకు అధ్యక్షుడు నిరాకరించడంతో బస్తీ నాయకులు, సంఘం సభ్యులతో మరో మారు చర్చించి నూతన కార్యవర్గం ఎన్నిక విషయమై నిర్ణయం తీసుకుంటామని బస్తీ సీనియర్ నాయకుడు, ఎన్నికల అధికారి నర్సింహారెడ్డి, వెంకట్‌రెడ్డి వివరించారు. ఈ నేపథ్యంలో త్వరలో ఇందిరానగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు జరుగుతాయనే చర్చ బస్తీలో మొదలైంది.


సంపూర్ణ ప్లాట్స్ నివాసితులతో మాజీ కార్పొరేటర్ బాబురావు

సమస్యలు పరిష్కరిస్తాం : బాబురావు


కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి) : కేపీహెచ్‌బీ 15వ ఫేజ్ సంపూర్ణ ఫ్లాట్స్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపుతామని మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు హామీ ఇచ్చారు. ఈ మేరకు అసోసియేషన్ ప్రతినిధి శ్రీనివాసరావు ఆహ్వానం మేరకు బుధవారం బాబురావు అక్కడ పర్యటించారు. మౌలిక వసతుల కల్పనలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే కృష్ణారావు, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

వరసిద్ధి వినాయక ఆలయ వార్షికోత్సవం

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి) : స్వాన్ లేక్ అపార్ట్‌మెంట్స్ గేటెడ్ కమ్యూనిటీలోని శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు బుధవారం గణపతి పూజతో ప్రారంభించారు. అర్చకులు మంత్రోచ్ఛరణాల మధ్య గణపయ్యకు పూజలు చేశారు. భక్తులు తొలుత వినాయకుడిని దర్శించుకొని పూజా కార్యక్రమాల అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు మల్లూరు కృష్ణమూర్తి, చోళ రాజేశ్వరరావు, శైలేష్ తివారీ, జమ్మిశెట్టి, చలపతి పాల్గొన్నారు.


పూజలు చేస్తున్న అర్చకులు

జింకల వాడలో వెలగని లైట్లు..!



ఫతేనగర్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ జింకల వాడలో వీధి దీపాలు వెలగడం లేదు. దీంతో రాత్రి పూట విధుల్లోనుంచి ఇండ్లకు తిరిగి వస్తున్న వాహనదారులు, పాదచారులు చీకట్లో ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు చోటు చేసుకుంటున్నాయి. ఒకవైపు దీపాలు వెలగక, మరోవైపు అకాల వర్షాలతో రోడ్లపై గుంతలు కనపడక వాహన దారులు గాయాల పాలవుతున్నారు. బస్తీ ఎంట్రన్స్ నుంచి హనుమాన్ టెంపుల్ వెనుకవైపు వరకు అంతా చీకటిగా ఉండడంతో ఈ మార్గం గుండా మహిళలు, విద్యార్థులు ఇళ్లకు బిక్కు బిక్కుమంటూ రావల్సివస్తుందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, డివిజన్ కార్పొరేటర్ స్పందించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

పోతుకూచి ట్రస్ట్‌కు సేవా సమ్మాన్ అవార్డు

మియాపూర్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): సంత్ ఈశ్వర్ సమ్మాన్ సమితి ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో ఉత్తమ సామాజిక సేవ చేసిన 12 మందిని గుర్తించి వారికి సేవా సమ్మాన్ అవార్డు అందించారు. అందులో నగరానికి చెందిన పోతుకూచి ట్రస్టుకు చెందిన శ్రీనివాస్ ఢిల్లీలో పూస సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. రూ.లక్ష చెక్కు, మెమెంటోతో ఆయన్ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోస్ భలే, కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్, సంత్ ఈశ్వర్ సమ్మాన్ సమితి అధ్యక్షుడు కపిల్ ఖన్నా తదితరులు పాల్గొన్నారు. బుధవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అవార్డు అందుకున్న శ్రీనివాస్‌ను రాజ్‌భవన్‌కు పిలిపించి అభినందించారు.

అలా తీసి.. ఇలా వండేయొచ్చు!

- మార్కెట్‌లో డీ హైడ్రేటెడ్/డ్రైడ్ వెజిటబుల్ ఫ్లెక్స్
- సమయం ఆదాతో రెడీమేడ్ కూరగాయల ముక్కలపై నగరవాసుల చూపు

బాలానగర్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): నగరంలో దాదాపు అందరివీ బిజీ జీవితాలే. వారానికొకసారి కూరగాయలు తెచ్చుకోవడం వారాంతం వరకు ఫ్రిజ్‌లో దాచుకోవడం. ఉన్నవాటితోనే ఏదో వంటకాన్ని చేసేయడం చాలా మంది చేసే పనే. కందిపప్పు, పెసరపప్పుల్లానే రకరకాల కూరగాయల ముక్కల్ని ఎన్ని రోజులు కావాలంటే అన్ని రోజులు డబ్బాల్లో దాచుకుని ఎప్పుడు కావాలంటే అప్పుడు వంటల్లో వాడుకునే వీలుంటే ఎంత బాగుంటుందని చాలా మంది అనుకుంటూ ఉంటారు. అందుకే నగర వాసుల సౌలభ్యం కోసం మార్కెట్లోకి డీ హైడ్రేటెడ్ వెజిటబుల్ ఫ్లెక్స్ అందుబాటులోకి వచ్చాయి. ఈ వెజిటబుల్ ఫ్లెక్స్ దేనికదే విడిగాను, అన్ని కలిపి కూడా దొరుకుతున్నాయి. ఈ డ్రైడ్ వెజిటబుల్ ఫ్లెక్స్‌తో ఎప్పుడు కావాలంటే అప్పుడు కూరలు చేసుకోవచ్చు. వీటిని కాసేపు నానబెట్టి మామూలు కూరల్లానే వండేసుకోవచ్చు పైగా వీటిని ముక్కలుగా కోసే పని కూడా ఉండదు. పాలకూర, టొమాటో, బంగాళదుంప, క్యారెట్, కాకర బీట్‌రూట్, క్యాబేజీ, కాలీఫ్లవర్, పుట్టగొడుగులు ఇలా రక రకాల కూరగాయలు, ఆకు కూరలతో పాటు పచ్చి మిర్చి ఉల్లి పాయలు కూడా ఎండబెట్టినవి వస్తున్నాయి.

ఎంతకాలమైనా పాడవవు..

మారుతున్న అవసరాల కోసం నిల్వ ఉండే కూరగాయ ముక్కలను ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు పలు కంపెనీలు డీ హైడ్రేటెడ్/డ్రైడ్ వెజిటబుల్ ఫ్లెక్స్‌ని మార్కెట్‌లోకి తీసుకు వస్తున్నాయి. కూరగాయలు, దుంపల్ని చిన్న చిన్న ముక్కలుగా కోసి ప్రత్యేక పద్ధతుల్లో వాటిలోని నీటిని తీసివేసి ఎండబెట్టడం ద్వారా ఫ్లెక్స్‌ను తయారు చేస్తున్నారు. ఈ కూరగాయల ముక్కల్ని ఓ 20 నిముషాల ముందు నీళ్లలో నాన బెట్టుకుంటే మామూలు కూరగాయ ముక్కల్లా అయిపోతాయి.


సూపర్ మార్కెట్‌లో అమ్మకానికి పెట్టిన రెడీమేడ్ కూరగాయల ముక్కలు


ప్యాకింగ్‌కు ముందు కూరగాయ ముక్కలు


కవర్లలో ప్యాక్ చేసిన డీ హైడ్రేటెడ్ వెజిటబుల్ ఫ్లెక్స్

వాటిని ఫ్రైడ్ రైస్ నూడుల్స్ లాంటి వంటకాల్లో వాడుకోవచ్చు. ఒరుగుల్లా ఒడియాల్లా ఇవి ఎంతకాలమైనా పాడవకుండా ఉంటుండడంతో వీటిని కొనేందుకు చాలా మంది ముందుకు వస్తున్నారు. సూప్‌ల కోసం ఎండబెట్టిన స్వీట్ కార్న్‌కూడా దొరుకుతున్నాయి. తొందరగా ఇంట్లో ఫ్రైడ్ రైస్, నూడుల్స్, సూప్ లాంటివి చెయ్యాలంటే ఆలూ క్యారెట్, బీన్స్, బఠాని, క్యాబేజీ ఇలా నాలుగైదు రకాల కూరగాయ ముక్కలు కొన్ని కావాలి. అన్ని కూరగాయలూ ఇంట్లో రడీగా ఉండక పోవచ్చు. కొని తెద్దామన్నా ఒకటి రెండు దుంపలు, చిన్న క్యాబేజీ ముక్క అమ్మరు. ఎక్కువ కొంటే మిగిలినవి పాడైపోతాయి. ఇలాంటి సమయంలో డీ హైడ్రేటెడ్/డ్రైడ్ వెజిటబుల్ ఫ్లెక్స్ ఎంతో ఉప యోగపడుతున్నాయని, వీటి వలన సమయం కూడా ఆదా అవుతోందని నగర వాసులు చెబుతున్నారు.


మూసాపేట అవంతినగర్‌తోటలో దేవాలయ ముఖద్వార శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం మూసాపేట డివిజన్ పరిధిలోని అవంతినగర్‌తోట అసోసియేషన్‌లో దేవాలయ ముఖద్వార గోపుర శంకుస్థాపన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. కాలనీలో ఉన్న సమస్యలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత బీఆర్‌ఎస్ హయాంలోనే కోట్లాది రూపాయలతో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామన్నారు. దశలవారీగా అన్ని చోట్ల ఆగిపోయిన పనులు పూర్తిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, అవంతినగర్‌తోట కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగడ్డలో ఇంటింటా ప్రచారం

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎక్కడైన అభివృద్ధి జరిగిందా అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం ఎర్రగడ్డ డివిజన్ జూబ్లీహిల్స్ బీఆర్‌ఎస్ అభ్యర్థి మాగంటిసునీతతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గత 22 నెలల కాలంలో ఇచ్చిన హామీల పేరుతో ప్రజలకు కోట్లాదిరూపాయలు బాకీ పడ్డారని కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. కార్యక్రమంలో బీర్‌ఆర్‌ఎస్ కో ఆర్డినేటర్ సతీష్‌అరోరా, డివిజన్ అధ్యక్షుడు సంజయ్, తదితరులు పాల్గొన్నారు.


ఓటు చోర్ కార్యక్రమంలో మాట్లాడుతున్న బండి రమేష్

'ఓటు చోర్' ప్రజల్లోకి తీసుకెళ్లాలి : బండి రమేష్

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఓటు చోర్ అంశాన్ని ప్రజల్లోకి వెళ్లేలా నాయకులు, కార్యకర్తలు చూడాలని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఏఐసీసీ అగ్రనాయకత్వం ఇచ్చిన ఓటు చోర్ కార్యక్రమం గురించి కూకట్‌పల్లి నియోజకవర్గంలో బ్లాక్ అధ్యక్షులు, మహిళా నాయకులు, డివిజన్ అధ్యక్షులతో పాటు యూత్ నాయకులతో కలిసి ప్రజల్లో చర్చ జరిగేలా చూస్తామన్నారు. పార్టీని బలోపేతం చేస్తూనే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించే బాధ్యత పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.


సతీష్‌రావుకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న గాజులరామరంలోని నకులేశ్వరీదేవి సిద్ధిపీఠం ఆలయ పండితులు

కోటి దీపోత్సవ వేడుకలకు రండి

హైదర్‌నగర్, అక్టోబరు8 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం సందర్భంగా గాజులరామారంలోని నకులేశ్వరీదేవి సిద్ధిపీఠం ఆధ్వర్యంలో ఈనెల 24నుంచి 28వ తేదీ వరకు కోటి దీపోత్సవ వేడుకలు నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు హాజరుకావాలని ఆలయ పండితులు బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావుకు ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో ఆలయ పండితులు అఖిలేశ్వర్‌శాస్త్రి, తిరునగిరి నరేంద్ర ఆచార్యులు తదితరులు ఉన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోట 23, వంకాయ 35, బెండకాయ 35, పచ్చి మిర్చి 50, బజ్జి మిర్చి 45, కాకరకాయ 35, బీరకాయ 45, క్యాబేజీ 23, బీన్స్ 55, క్యారెట్ 55, గోబి పువ్వు 30, దొండకాయ 40, చిక్కుడు కాయ 55, గోరు చిక్కుడు 55, బీట్‌రూట్ 40, క్యాప్సికం 55, ఆలుగడ్డ 24, కీర 23, దోసకాయ 18, సొరకాయ 25, పొట్లకాయ 19, కంద 45, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 22, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 25, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 10-12, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 80, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 55, లోబా 40, ఆ కాకరకాయ 80. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

సీసీ రోడ్డు పనుల పరిశీలన

హైదర్‌నగర్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రజల సౌకర్యార్థం ప్రతీ కాలనీలో సీసీ రోడ్లు వేస్తున్నామని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. బుధవారం ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్‌నగర్ కాలనీలో రూ.9.50లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. నాణ్యత ప్రమాణాలతో గడువు లోగా పనులు పూర్తిచేయాలన్నారు. ప్రతీ కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తున్నామని, సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో స్థానికులు జి.రవి, గోపి, ఆంజనేయులు, నారాయణ, చిన్న, ప్రవీణ్, రవీందర్‌రెడ్డి, రాజు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



మోర్చాల అధ్యక్షులను సన్మానిస్తున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

పార్టీ బలోపేతానికి కృషి చేయండి

హైదర్‌నగర్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్, కూకట్‌పల్లి పార్ట్-2 పాపిరెడ్డినగర్ డివిజన్‌లలో బీజేపీ మోర్చాల అధ్యక్షులు బుధవారం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావును ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన నూతన మోర్చాలను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అందరూ కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు వంశీరెడ్డి, బాలుయాదవ్, నాయకులు భూపాల్‌రెడ్డి, రాజిరెడ్డి, సాయి, నర్సింగ్, గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.



సతీష్‌రావుకు ఆహ్వానపత్రిక అందజేస్తున్న సిద్ధిపీఠం ఆలయ పండితులు

కోటి దీపోత్సవానికి రావాలని ఆహ్వానం

హైదర్‌నగర్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం సందర్భంగా గాజులరామరంలోని నకులేశ్వరీదేవి సిద్ధిపీఠం వారి ఆధ్వర్యంలో ఈ నెల 24 నుంచి 28 వరకు కోటి దీపోత్సవం నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు హాజరుకావాలని ఆలయ పండితులు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావుకు ఆహ్వానపత్రిక అందజేశారు. కార్యక్రమంలో ఆలయ పండితులు అఖిలేశ్వర్‌శాస్త్రి, తిరునగిరి నరేంద్ర ఆచార్యులు తదితరులు ఉన్నారు.



కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న పోతుకూచి ట్రస్ట్ నిర్వాహకుడు శ్రీనివాస్

పోతుకూచి ట్రస్ట్‌కు సేవా సమ్మాన్ అవార్డు

మియాపూర్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): సంత్ ఈశ్వర్ సమ్మాన్ సమితి ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో ఉత్తమ సామాజిక సేవ చేసిన 12 మందిని గుర్తించి వారికి సేవా సమ్మాన్ అవార్డు అందించారు. అందులో నగరానికి చెందిన పోతుకూచి ట్రస్ట్‌కు చెందిన శ్రీనివాస్ ఢిల్లీలో పూస సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. రూ.లక్ష చెక్కు, మెమెంటోతో ఆయన్ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోస బలే, కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్, సంత్ ఈశ్వర్ సమ్మాన్ సమితి అధ్యక్షుడు కపిల్ ఖన్నా తదితరులు పాల్గొన్నారు. బుధవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అవార్డు అందుకున్న శ్రీనివాస్‌ను రాజ్‌భవన్‌కు పిలిపించి అభినందించారు.



కూకట్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు దిశానిర్దేశం చేస్తున్న అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా

విద్యార్థులు పట్టుదలతో చదవాలి

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా

కూకట్‌పల్లి, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): ఆర్థికంగా బలంగా లేకపోయినా పట్టుదలతో చదివి ఉన్నతస్థాయికి చేరుకున్న వారిని ఆదర్శంగా తీసుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా అన్నారు. బుధవారం కూకట్‌పల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పాల్గొని పదవతరగతి విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ప్రత్యేక తరగతులు ఎలా జరుగుతున్నాయో వారిని అడిగి తెలుసుకున్నారు. చదువుకు పేదరికం అడ్డుకాదన్నారు. చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. పది, ఇంటర్, డిగ్రీ, ఏ దశలోనూ చదువును నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. అనంతరం పాఠశాలలో మండల విద్యాధికారుల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుల ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి విజయకుమారితో కలిసి వారు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయిలో మేడ్చల్ జిల్లాను ఉత్తీర్ణతలో ప్రథమస్థానంలో ఉంచేలా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని అదనపు జిల్లా కలెక్టర్ రాధిక గుప్తా ఆదేశించారు. ఉపాధ్యాయులకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తామన్నారు. ఈకార్యక్రమంలో అకాడమీ అధికారి రవీందర్‌రాజు, జిల్లాలోని మండలవిద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

పనుల్లో జాప్యం.. ఇబ్బందుల్లో ప్రజలు

చందానగర్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): రోడ్డు విస్తరణ పనుల్లో నిర్లక్ష్యం తాండవిస్తుంది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్-ముంబై జాతీయ రహదారి(65) విస్తరణలో భాగంగా చందానగర్‌లోని గంగారం హనుమాన్ దేవాలయం నుంచి బీహెచ్ఈఎల్ చౌరస్తా వరకు రోడ్డుకు ఇరువైపులా బాక్స్ డ్రెయిన్‌లు నిర్మిస్తున్నారు. అయితే గుంతలు తవ్వి నెలలు గడుస్తున్నా పనుల్లో పురోగతి లేదు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పనుల కోసం తవ్విన గుంతల్లో వరద నీరు చేరి కాలువలను తలపిస్తున్నాయి. దీంతో జాతీయ రహదారిపై వెళ్లే భారీ వాహనాలు ప్రమాదాలు బారిన పడుతున్నాయి. ఇటీవల లారీలు, ట్రక్కులు, కార్లు, డీసీఎం గుంతలో కూరుకుపోగా క్రేన్ సహాయంతో బయటకు తీశారు. పైప్‌లైన్లు వేసిన చోట సరిగా మట్టిని పూడ్చకపోవడంతో వాహనాలు దానిపై నుంచి వెళ్లడంతో కుంగిపోయి దిగబడుతున్నాయి. ప్రమాదాలను నివారించేందుకు అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు, వాహనదారులు మండిపడుతున్నారు. నిత్యం ట్రాఫిక్ సమస్య, నెలల తరబడి పనుల్లో జాప్యంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరితగతిన పనులు పూర్తి చేసి సమస్యను పరిష్కారించాలని కోరుతున్నారు.



బాక్స్ డ్రెయిన్ నిర్మాణం కోసం తవ్విన గుంతలు

సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి



నిత్యం రద్దీగా ఉండే జాతీయ రహదారికి ఇరువైపులా గుంతలు తవ్వి వదిలేశారు. గుంతల అంచు నుంచి వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి.ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి. **- రాధాకృష్ణ, చందానగర్**

నెలలు గడుస్తున్నా పురోగతి లేదు



చందానగర్ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా మొన్నటి వరకు మంజీరా పైపులైన్లకు మరమ్మతులు చేశారు. ఆ తర్వాత కొన్ని రోజులకే బాక్స్ డ్రెయిన్ నిర్మాణం కోసం గుంతలు తవ్వారు. నెలలు గడుస్తున్నా పనుల్లో ఎలాంటి పురోగతి లేదు. జాప్యం కారణంగా అనేక ఇబ్బందులు పడుతున్నాం. **- జనార్దన్, చందానగర్**



కార్యక్రమంలో మాట్లాడుతున్న బండి రమేశ్

'ఓటు చోర్'ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: బండి రమేశ్

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): ఓటు చోర్ అంశాన్ని ప్రజల్లోకి వెళ్లేలా నాయకులు, కార్యకర్తలు చూడాలని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఏఐసీసీ అగ్రనాయకత్వం ఇచ్చిన ఓటు చోర్ కార్యక్రమం గురించి కూకట్‌పల్లి నియోజకవర్గంలో బ్లాక్ అధ్యక్షులు, మహిళా నాయకులు, డివిజన్ అధ్యక్షులతో పాటు యూత్ నాయకులతో కలిసి ప్రజల్లో చర్చ జరిగేలా చూస్తామన్నారు. పార్టీని బలోపేతం చేస్తూనే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించే బాధ్యత పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

రోడ్లపై పారుతున్న మురుగు

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

చందానగర్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే రహదారిపై డ్రైనేజీ మురుగు నిల్వ ఉండడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. చందానగర్ డివిజన్ జాతీయ రహదారి నుంచి పీజేఆర్ ఎన్‌క్లేవ్‌కు వెళ్లే రహదారి గ్రీన్‌హిల్స్ అపార్ట్‌మెంట్స్ ఎదుట మ్యాన్‌హోల్స్ నుంచి మురుగునీరు పొంగి రోడ్డుపై పారుతుంది. ఈ మార్గం ద్వారా నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. 15 రోజులుగా మురుగు సమస్య ఉండటంతో ఈ మార్గంలో ఉన్న అయ్యప్పస్వామి ఆలయానికి వచ్చేవారు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యామ్నాయ మార్గాలు లేకపోవడంతో ఇక్కడి నుంచే రాకపోకలు సాగించాల్సి వస్తుందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



రోడ్డుపై నిలిచిన మురుగు నీరు



కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న స్థానికులు

సమస్యలు పరిష్కరించాలని వినతి

గచ్చిబౌలి, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ నేతాజీనగర్‌లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం స్థానికులు కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కాలనీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీరోడ్లు, శానిటేషన్, వీధి దీపాలు వంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని వారు వినతిపత్రంలో వివరించారు. స్పందించిన కార్పొరేటర్ ప్రాధాన్యత క్రమంలో అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు బేరి రాంచందర్‌యాదవ్, స్థానికులు జోషి, చిట్టెమ్మలాల్‌రెడ్డి, జయారెడ్డి, రాధారాణిరెడ్డి, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

బొటానికల్ గార్డెన్‌లో వన్యప్రాణి వారోత్సవాలు

రాయదుర్గం, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ, బొటానికల్ గార్డెన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ వన్యప్రాణి వారోత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 2 నుంచి 8 వరకు పాలపిట్ట పండుగ పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆన్‌లైన్ పోస్టర్, డ్రాయింగ్ పోటీలు, ఆఫ్‌లైన్ డ్రాయింగ్, పోస్టర్ మేకింగ్, వన్యప్రాణి ఫొటోగ్రఫీ పోటీలు, వన్యప్రాణుల ప్రదర్శనలు, పాములపై అవగాహన సదస్సు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో ప్రోగ్రెస్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, గీతాంజలి వేదిక స్కూల్, జమైతుల్ ముఫ్లిహాట్, డెక్కన్ కళాశాల ఆఫ్ మెడికల్ సైన్సెస్, గోకరాజు రంగరాజు వంటి విద్యా సంస్థల నుంచి ఆన్‌లైన్ ద్వారా 58 డ్రాయింగ్స్, పోస్టర్స్ వచ్చాయి. వాటిల్లో ఉత్తమ డ్రాయింగ్స్, పోస్టర్స్‌ను ఎంపిక చేసి సర్టిఫికెట్లు అందజేశారు. అదేవిధంగా ఫొటోగ్రఫీ పోటీలో 18 మంది పాల్గొనగా ముగ్గురు విజేతలుగా నిలిచారు. ఫొటో ఎగ్జిబిషన్‌కు 23 మంది నుంచి 82 ఫొటోలు రాగా 40 ఫొటోలు ప్రదర్శనలో ఉంచారు. వివిధ పాఠశాలల నుంచి 130 మంది విద్యార్థులు పాల్గొని 130 డ్రాయింగ్స్, పోస్టర్స్‌ను వేయగా అందులో 13 డ్రాయింగ్స్, పెంటింగ్స్‌ను ఎంపిక చేసి ఎకో టూరిజం అసిస్టెంట్ డైరెక్టర్ శిరీష విజేతలకు సర్టిఫికెట్స్, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో రంగారెడ్డి డీఎం వి.తనూజ, ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్, ప్లాంటేషన్ మేనేజర్ వి.లక్ష్మారెడ్డి, డిప్యూటీ రేంజ్ అధికారి శ్రీనివాసరెడ్డి, ప్రాజెక్ట్ మేనేజర్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.



పోటీల్లో విజేతలుగా నిలిచి సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులు



కమలాప్రసన్ననగర్‌లో తాగునీటి లీకేజీని పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

రోడ్డు పాలవుతున్న తాగునీరు

హైదర్‌నగర్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగ్ డివిజన్ కమలా ప్రసన్ననగర్ మెయిర్ రోడ్డులో పది రోజుల నుంచి తాగునీరు వృథాగా పోతుందని, అధికారులు పట్టించుకోవడం లేదని డివిజన్ బీజేపీ అధ్యక్షుడు వంశీరెడ్డి అన్నారు. బుధవారం తాగునీరు లీకవుతున్న ప్రాంతాన్ని నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాలుగు రోజుల క్రితమే తాగునీటి వృథాపై అధికారులకు ఫిర్యాదు చేశామని, అయినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా తాగునీరు రోడ్డుపై పారుతుండటంతో రోడ్డు బురదమయంగా మారి వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారుతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని, లేదంటే పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

వెలగని వీధి దీపాలు

మియాపూర్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ పరిసర ప్రాంతాల్లో రాత్రి వేళ వీధి దీపాలు వెలగడం లేదు. రేగులకుంట, దీప్తిశ్రీనగర్, ధర్మపురి క్షేత్రం రోడ్డు పూర్తి అంధకారంగా మారింది. ప్రశాంత్‌నగర్, మక్తా రోడ్డు, మక్తా చెరువు రోడ్డు, మయూరినగర్ ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగడం లేదు. ఈ ప్రాంతాల్లో రాత్రివేళ అంధకారం వ్యాపిస్తోంది. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లపై గుంతలు ఏర్పడ్డాయి, అసలే గుంతలమయంగా మారిన రోడ్లలో చీకటిగా ఉండటంతో వాహనదారులు ప్రమాదాల బారినపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ ప్రాంతాల్లో వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కూకట్‌పల్లి అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం మూసాపేట డివిజన్ పరిధిలోని అవంతినగర్‌తోట అసోసియేషన్‌లో దేవాలయ ముఖద్వార గోపుర శంకుస్థాపన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. కాలనీలో ఉన్న సమస్యలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ హయాంలోనే కోట్లాది రూపాయలతో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామన్నారు. దశలవారీగా అన్ని చోట్ల ఆగిపోయిన పనులు పూర్తిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, అవంతినగర్‌తోట కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



దేవాలయ ముఖద్వార శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు తదితరులు

ఎర్రగడ్డలో ఇంటింటి ప్రచారం..

కూకట్‌పల్లి, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎక్కడైనా అభివృద్ధి జరిగిందా అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రశ్నించారు. బుధవారం ఎర్రగడ్డ డివిజన్ జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత 22 నెలల కాలంలో హామీలతో ప్రజలకు కోట్లాది రూపాయలు బాకీ పడ్డారని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. కార్యక్రమంలో బీర్ఆర్ఎస్ కో ఆర్డినేటర్ సతీష్‌అరోరా, డివిజన్ అధ్యక్షుడు సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఇక్కట్లు తీరేదెన్నడో?

- రోజురోజుకు పెరుగుతున్న వాహనాల రద్దీ
- వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు
- సమస్యను పరిష్కరిస్తామంటున్న ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): మియపూర్, చందానగర్, హఫీజ్ పేట, కొండాపూర్ ప్రాంతాల్లో గతంతో పోల్చితే గత ఆరు నెలలుగా ట్రాఫిక్ సమస్య విపరీతంగా పెరిగింది. మరో పక్క భారీ వర్షాలతో రోడ్ల పైకి వరద నీరు పోటెత్తింది. ట్రాఫిక్ సమస్య మరింత జఠిలంగా మారింది. కేవలం 10 నుంచి 15 నిమిషాల ప్రయాణానికి గంట నుంచి గంటన్నర వరకు సమయం పడుతోంది. దీంతో కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా మియపూర్, చందానగర్ జాతీయ రహదారికి ఇరువైపులా 40 అంతస్తుల నిర్మాణాలు, బొల్లారం, ఆల్విన్ గంగారాం, మదీనగూడ ప్రాంతాల్లో పదుల సంఖ్యలో అపార్ట్‌మెంట్‌లు, గేటెడ్ కమ్యూనిటీలు వచ్చాయి. దీనికి తోడు వినోదాన్ని పంచే మాల్స్ ఉన్నాయి. కొత్తగా బ్రాండెడ్ దుస్తుల దుకాణాలు, స్వర్ణాభరణాల దుకాణాలు వెలిశాయి. అదేవిధంగా మియపూర్ ఆల్విన్ బొల్లారం చౌరస్తాలలో మూడు వైపుల నుంచి భారీగా వాహనాల సంఖ్య పెరిగింది. వర్షాకాలంలో ద్విచక్ర వాహనాల సంఖ్య తగ్గి 30 శాతానికి పైగా కార్ల సంఖ్య పెరిగింది.





రోడ్లపై భారీగా నిలిచిపోయిన వాహనాలు(ఫైల్)

ధ్వంసమైన రోడ్లు..

వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి వాహనాలు నత్తనడకన నడుస్తున్నాయి. మరో వైపు 5 కిలోమీటర్ల పొడవున మియాపూర్ నుంచి బీహెచ్ఈఎల్ వరకు రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ, వరద నీటి కాల్వ అభివృద్ధి పనులతో రోడ్డు ఇరుకుగా మారింది. దీని వల్ల మియాపూర్, గంగారాం, మదీనగూడ దీప్తిశ్రీనగర్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యతో భారీ సంఖ్యలో వాహనాలు గంటల తరబడి నిలిచిపోతున్నాయి. ఉదయం, సాయంత్రం సమయాల్లో కిలోమీటర్ల కొద్దీ వాహనాలు గంటల తరబడి రోడ్లపై నిలిచిపోతున్నాయి.

రూ.1650 కోట్ల నిధులతో ట్రాఫిక్‌కు చెక్



మియాపూర్ నుంచి గంగారాం వరకు రెండు ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌ల నిర్మాణాలతో కొంతమేర ఫలితం ఉంటుంది. రోడ్ల విస్తరణ పనులకు సంబంధించి ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేశాం. పనులకు అన్ని అనుమతులు రాగానే రూ.1650 కోట్ల నిధులతో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు ప్రారంభిస్తాం.

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

కార్ల సంఖ్య పెరిగింది

వర్షాకాలం కావడంతో వాహనదారులు ఎక్కువగా కార్లను వాడుతున్నారు. రోడ్లపై 30 శాతం వరకు కార్లు పెరిగాయి. చౌరస్తాకు మూడు వైపుల నుంచి వాహనాల రద్దీ పెరుగుతోంది. మాల్స్, నివాస ప్రాంతాలు పెరడం వల్ల ట్రాఫిక్ సమస్య పెరుగుతోంది.

- ప్రశాంత్, మియాపూర్ ట్రాఫిక్ సీఐ

అపరిశుభ్రతకు కేరాఫ్ రికార్డ్స్ రూమ్స్

- నేలపై పడి ఉన్న దరఖాస్తులు, దస్త్రాలు
- వాటిని కొట్టేస్తున్న ఎలుకలు
- దుమ్ముతో దర్శనమిస్తున్న రికార్డులు
- కుత్బుల్లాపూర్ సర్కిల్ ఆఫీసులోని దుస్థితి ఇదీ

కుత్బుల్లాపూర్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం అపరిశుభ్రతకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఒకపక్క నేలపై పడి ఉన్న పేపర్లు, రికార్డులు, వాటి మధ్యలో పడి ఉన్న ఖాళీ వాటర్ బాటిళ్లు.. రూమ్ అంతా దుమ్ము, ధూళి.. మరో పక్క రికార్డులను కొట్టేస్తున్న ఎలుకలు. సర్కిల్ ఆఫీసు ఆవరణలో ఈ పరిస్థితి ఉందనుకొనేరు... కానే కాదు.. ఎంతో ముఖ్యమైన రికార్డులను భద్రపర్చే గదుల్లోని దృశ్యమిది. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఇచ్చిన దరఖాస్తులతో పాటు ఆస్తి పన్ను, భవన నిర్మాణ అనుమతులు, ఇతర విభాగాల రికార్డులను మొదటి అంతస్తులోని రికార్డ్స్ రూమ్స్‌లో భద్రపరుస్తారు. కార్యాలయాన్ని శుభ్రం చేసేందుకు పదుల సంఖ్యలో సిబ్బంది ఉన్నప్పటికీ కొన్ని నెలలుగా రికార్డుల గదులను పట్టించుకోవడం లేదని ఇక్కడి దుస్థితిని చూస్తే అర్థమవుతుంది. కార్యాలయానికి వచ్చే ప్రజలు ఇక్కడి అపరిశుభ్ర వాతావరణాన్ని చూసి సిబ్బంది, అధికారుల పని తీరుపై ముక్కున వేలేసుకుంటున్నారు. కార్యాలయంలో పరిశుభ్రత పాటించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



చిందరవందరగా ఉన్న పేపర్లు



చెల్లా చెదురుగా ఉన్న పేపర్లలో పడేసిన వాటర్ బాటిళ్లు

మరోసారి జరగకుండా చూస్తాం: డీసీ

ఈవిషయంపై ఉప కమిషనర్ నర్సింహను వివరణ కోరగా.. పని ఎక్కువగా ఉండడంతో శుభ్రం చేయలేదని తెలిసింది. మరోసారి కార్యాలయ ఆవరణతో పాటు గదులు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటాం..



ప్రగతి హైట్స్ బిల్డింగ్ వద్ద పగిలిన మంజీర పైప్‌లైన్ వాల్వ్, వృథాగా పోతున్న నీరు

పగిలిన మంజీరా నీటి వాల్వ్.. వృథాగా పోతున్న నీరు

- మరమ్మతులు చేపట్టని అధికారులు

నిజాంపేట, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి) : ప్రగతినగర్‌లోని డబుల్ రోడ్డులో ప్రగతి హైట్స్ బిల్డింగ్ ఎదురుగా మంజీర పైప్ వాల్వ్ పగిలిపోయి నెలలు గడుస్తున్నా పూర్తి స్థాయిలో మరమ్మతులకు నోచుకోవడం లేదు. దీంతో తాగునీరు వృథాగా పోతోంది. జలమండలి సిబ్బంది తూతూ మంత్రం మరమ్మతులు చేపట్టి చేతులు దులిపేసుకున్నారు. ఎవ్వరికీ ఎలాంటి ప్రమాదం జరగకుండా ఆ వాల్వ్ చుట్టూ రెండు కర్రలు పాతి వదిలేశారు. దీంతో తాగునీరు లీక్ అవుతుండటంతో అక్కడ పెద్ద గుంత ఏర్పడింది. అందులోని నీరు నిల్వ ఉండటంతో మురుగులా మారింది అందులో చెత్తాచెదార పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మంజీర పైప్ లైన్ వాల్వ్‌కు రిపేర్ చేయించి, నీటి వృథాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.



పత్రికల్లో వచ్చిన క్లిప్పింగ్‌ను చూపిస్తూ మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

ఏ హోదాతో శంకుస్థాపనలు చేస్తున్నారు?

- మరోసారి చేస్తే హన్మంత్‌రెడ్డిని అడ్డుకుంటాం: బీజేపీ నేతలు

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి) : ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధి కాకపోయినా కొలన్ హన్మంత్‌రెడ్డి ఏ హోదాతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నారని బీజేపీ నాయకులు ప్రశ్నించారు. మళ్లీ శంకుస్థాపనలు చేసేందుకు వస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు. బీజేపీ కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కో కన్వీనర్ శివాజీరాజు, రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధి సరితారావు, కొంపల్లి మున్సిపాలిటీ బీజేపీ పట్టణ అధ్యక్షుడు సతీష్ సాగర్, ఉపాధ్యక్షులు ప్రకాష్‌రావు బుధవారం కొంపల్లిలోని బీజేపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఏ హోదాతో వచ్చి కొంపల్లి మున్సిపాలిటీలో ఈనెల 6న రూ.40 లక్షలతో బీటీ రోడ్డు పనులకు హన్మంత్ రెడ్డి శంకుస్థాపన చేశారో అధికారులు సమాధానం చెప్పాలన్నారు. మంత్రి నిధులు మంజూరు చేశారని చెబుతున్న హన్మంత్‌రెడ్డి మున్సిపల్ నుంచి వచ్చే నిధులతో చేపట్టే పనులను ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు లేదా అధికారులు మాత్రమే ప్రారంభించాలనే విషయం తెలియదా? అని ప్రశ్నించారు. ప్రత్యేక అధికారులకు, కమిషనర్‌కు కనీస సమాచారం ఇవ్వకుండా ప్రజాప్రతినిధులు కాని వ్యక్తులు ఇలా శంకుస్థాపనలు చేస్తే ఊరుకోబోమని బీజేపీ నాయకులు అన్నారు. ఈ విషయంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని, మున్సిపల్ యాక్ట్ ప్రకారం కమిషనర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



పార్కులో మొక్క నాటి నీరు పోస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్, కార్పొరేటర్ తారాచంద్రారెడ్డి తదితరులు

ఆహ్లాదం పంచేందుకు పార్కుల అభివృద్ధి

- ఎమ్మెల్యే వివేకానంద్

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేందుకు పార్కులను అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని గోదావరి హోమ్స్‌లో రూ.28 లక్షలతో అభివృద్ధి చేసిన పార్కును ఆయన కార్పొరేటర్ తారా చంద్రారెడ్డితో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గోదావరి హోమ్స్ కాలనీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయలను వెచ్చించి మౌలిక వసతులు కల్పించామని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కాలనీ రహదారులపై వర్షం నీరు నిలిచిపోకుండా త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అఖిలపక్ష నేతలు సంతప్ మాధవరెడ్డి, భరతసింహారెడ్డి, సిద్దిరాములు, సుధాకర్, మధుసూదన్‌రాజు, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ననూందర్‌రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తిరుమలరావు, ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అపార్టుమెంట్‌లోకి వచ్చిన కొండచిలువ

అపార్టుమెంట్‌లో కొండ చిలువ కలకలం

నిజాంపేట, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): బాచుపల్లిలోని ఓ అపార్టుమెంట్‌లో కొండచిలువ కలకలం రేపింది. ఈ ఘటనతో స్థానికులు భీతిల్లిపోయారు. బుధవారం బాచుపల్లి రెడ్డీ ల్యాబ్ సమీపంలోని అపార్టుమెంట్ రెండో అంతస్తులోకి కొండచిలువ వచ్చింది. స్థానికులు గుర్తించి స్నేక్‌సొసైటీ సభ్యులకు తెలియచేయడంతో వారు అక్కడికి వచ్చి కొండచిలవను పట్టుకున్నారు. దీంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. కాగా, ఈ కొండచిలువ రెండో అంతస్తు వరకు ఎలా వచ్చిందనేది స్థానికుల్లో పెద్ద ప్రశ్నగా మారింది. ఎవరైనా తీసుకొచ్చారా? లేక అదే వచ్చిందా? అనేది తెలుసుకొనేందుకు సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తున్నారు.

కార్మికుల సంక్షేమమే లక్ష్యం

- బీఆర్‌టీయూ నాయకుడు రవి



కార్మికులకు జీతం అందజేస్తున్న రవి

షాపూర్‌నగర్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదని, వారి సంక్షేమమే తమ లక్ష్యమని బీఆర్‌టీయూ రాష్ట్ర నాయకుడు రవి అన్నారు. బుధవారం షాపూర్‌నగర్‌లోని తన నివాసంలో ఆయన మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ పారిశ్రామిక ప్రాంతంలోని నాసెన్స్ ల్యాబ్ కంపెనీలో మీనాక్షి కాంట్రాక్టర్ సర్వీస్ ద్వారా రాజ్‌కుమార్, నవీన్‌లు కొన్నేళ్లుగా కార్మికులుగా పని చేస్తున్నారని తెలిపారు. అనివార్య కారణాల వల్ల కొన్ని రోజుల క్రితం వీరు పని మానేశారన్నారు. వీరికి రావాల్సిన నెల జీతం రూ. 18 వేలు ఇవ్వకపోవడంతో కాంట్రాక్టర్‌తో మాట్లాడి జీతం డబ్బులు ఇచ్చేందుకు ఒప్పించామన్నారు. కాగా, బుధవారం ఇద్దరు కార్మికులకు రూ. 18 వేలు తన కార్యాలయంలో రవి అందజేశారు. కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ పాల్గొన్నారు.



ఆటో డ్రైవర్‌ను పత్రాలు అడుగుతున్న అడిషనల్ డీసీపీ పురుషోత్తమ్

ఆటో డ్రైవర్లు డ్రెస్ కోడ్ పాటించాలి

గాజులరామారం, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): ఆటో డ్రైవర్లు డ్రెస్ కోడ్‌ను తప్పని సరిగా పాటించాలని మేడ్చల్ అడిషనల్ డీసీపీ పురుషోత్తమ్ అన్నారు. సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని సూరారం గ్రామం రోడ్డులో బుధవారం సీఐ సుధీర్ కృష్ణ, సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ, ప్రతీ వాహనదారుడు ట్రాఫిక్ నియమ నిబంధనల ప్రకారం నడుచుకోవాలన్నారు. వాహనం తీసుకొని బయటకు వెళుతున్న ప్రతి ఒక్కరూ వాహనానికి సంబంధించిన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ తప్పని సరిగా తమ వెంట ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు కిషన్, లీమా, సిబ్బంది పాల్గొన్నారు.



హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీలోని రోడ్డుపై పారుతున్న వర్షపు నీరు

చినుకు పడితే యాతనే!

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్‌లో బుధవారం మధ్యాహ్నం పది నిమిషాల పాటు కురిసిన వర్షానికే రోడ్లన్నీ జలమయం అయ్యాయి. సుచిత్ర ప్రధాన రహదారి నుంచి పద్మానగర్ రింగ్ రోడ్డుకు వెళ్లే ప్రధాన రహదారిలోని దుర్గా ఎస్టేట్ మీదుగా హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీలోకి వర్షపు నీరు రావడంతో ఆ దారిలో వెళ్లే పాదచారులు, ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. వర్షం వచ్చిన ప్రతీసారి ఇదే విధంగా నీరు చేరి అవస్థలు పడుతున్నామని స్థానికులు తెలిపారు. ఇక భారీ వర్షాలు పడితే పై నుంచి వచ్చే వరద నీటితో రాఘవేంద్ర కాలనీ రోడ్డుపై మోకాలు లోతు నీటిలోంచి వెళ్లాల్సి వస్తోందని కాలనవాసులు పేర్కొంటున్నారు. పై నుంచి తమ కాలనీలోకి నీరు రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు.



ముందు వెళ్తున్న కారుపై పడిన పైపులు



రోడ్డుపై పడిపోయిన ఇనుప పైపులు

‘ఓవర్ లోడ్’.. ప్రమాదం

- మినీట్రక్ నుంచి జారి కారుపైన, ట్రక్ వెనుక పడ్డ ఇనుప పైపులు
- కారు వెనుక సీట్లో ఎవరూ లేకపోవడంతో తప్పిన ముప్పు

కుత్బుల్లాపూర్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఓవర్ లోడ్‌తో వెళ్తున్న టాటా ఏస్ మినీ ట్రక్‌ను డ్రైవర్ సడన్‌బ్రేక్ కొట్టడంతో అందులో ఉన్న పైపులు ముందు వెళ్తున్న కారుతో పాటు వెనకాల పడిపోయాయి. అయితే, అదృష్టవశాత్తు ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. వివరాల్లోకి వెళ్తే.. మినీ ట్రక్ (ఏపీ 28 టీఏ 5522) సుమారు 20 క్వింటాళ్ల ఇనుప పైపుల లోడ్‌తో జీడిమెట్ల పారిశ్రామిక వాడ నుంచి ఐడీపీఎల్ వైపు వెళ్తోంది. చింతల్‌లోని రాయల్ డిగ్రీ కళాశాల వద్దకు రాగానే డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో మినీ ట్రక్‌లో ఉన్న కొన్ని పైప్‌లు జారి ముందు వెళ్తున్న కారుపై, కొన్ని పైపుల వెనకాల రోడ్డుపై పడిపోయాయి. ఆ సమయంలో కారు వెనుక సీట్లోను, ట్రక్ వెనుక ఎవ్వరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. ఆ వాహనం కెపాసిటీ 10 క్వింటాళ్లు కాగా, సుమారు 20 క్వింటాళ్ల పైపులను లోడ్ చేసుకొని వెళ్లడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పలువురు పేర్కొన్నారు. రోడ్డుపై ఇనుప పైపులు పడిపోవడంతో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటలకు ఐడీపీఎల్ నుంచి చింతల్ వరకు, జీడిమెట్ల పీఎస్ నుంచి చింతల్‌లోని రాయల్ కళాశాల వరకు వాహనాలు నిలిచిపోయి భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో ఆ సమయంలో అంబులెన్సులు వెళ్లడం కూడా ఇబ్బందిగా మారింది.



ట్రాఫిక్‌లో చిక్కుకున్న అంబులెన్స్

మార్కెట్‌లో మధుర ఫలాలు

- కిలో రూ.100కి పైగా పలుకుతున్న ధర
- సీతాఫలంలో పోషకాలు, ఔషధ గుణాలు ఎక్కువే అంటున్న వైద్యులు



రోడ్లపక్కన గంపల్లో పెట్టి విక్రయిస్తున్న చిరు వ్యాపారులు

బాలానగర్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): మార్కెట్‌లో సీతాఫలాలు సందడి చేస్తున్నాయి. హోల్‌సేల్ వ్యాపారులు నల్గొండ, వికారాబాద్, మెదక్ ప్రాంతాల అడవుల నుంచి తెప్పించి విక్రయిస్తున్నారు. చిరు వ్యాపారులు తోపుడు బండ్లపై కొందరు రోడ్ల పక్కన, రైతు బజ్లాలో ఇంకొందరు గంపల్లో పెట్టి విక్రయిస్తున్నారు. కిలో రూ.90 నుంచి 150 వరకు లేదా ఒక్కో కాయ రూ.15 నుంచి రూ.20 చొప్పున అమ్ముతున్నారు. కొందరు మగ్గిన పండ్లు, మరికొందరు పక్వానికి రాని కాయలను విక్రయిస్తున్నారు.

ఎన్నో పోషకాలు..

సీతాఫలంలో ఎన్నో పోషకాలు ఔషధగుణాలు ఉన్నాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఈ పండ్లలో రోగనిరోధక శక్తిని పెంచడంలో దోహదపడే విటమిన్ సి, న్యూరోట్రాన్స్ మీటర్‌కు సహాయపడే విటమిన్ బీ6 అధికంగా ఉంటుందని వారు అంటున్నారు. కెరిటినాయిడ్లు, ప్లైవనాయిడ్లు శక్తి వంతమైన యాంటీ ఆక్సిడెంట్లను కల్గి ఉంటుందని ఇది రక్తపోటును నియంత్రిస్తుందని తెలియజేస్తున్నారు. వీటిలో ఫైబర్ అధికంగా ఉండడంతో జీర్ణక్రియను మెరుగు పరచడం.. కేన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుందని నిపుణులు సలహాఇస్తున్నారు. ఇందులోని విటమిన్ ఏ దృష్టిని మెరుగు పరచడంలో దోహద పడుతుంది. దీనిలోని బీ6 విటమిన్ మెదడు పని తీరును మెరుగు పరుస్తుందని వారు సూచిస్తున్నారు.



విద్యార్థులు పట్టుదలతో చదవాలి

- మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

కూకట్‌పల్లి, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): ఆర్థికంగా లేకపోయినా పట్టుదలతో చదివి ఉన్నతస్థాయికి చేరుకున్న వారిని ఆదర్శంగా తీసుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా అన్నారు. బుధవారం కూకట్‌పల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పాల్గొని పదవతరగతి విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ప్రత్యేక తరగతులు ఎలా జరుగుతున్నాయో వారినడిగి తెలుసుకున్నారు. చదువుకు పేదరికం అడ్డుకాదన్నారు. చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. పది, ఇంటర్, డిగ్రీ, ఏ దశలోనూ చదువును నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. అనంతరం పాఠశాలలో మండల విద్యాధికారుల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుల ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి విజయకుమారితో కలిసి వారు పాల్గొన్నారు.

గుంతలమయంగా ప్రగతినగర్ ప్రధాన రోడ్డు

- ప్రమాదాల బారిన ద్విచక్రవాహనదారులు
- మరమ్మతులు చేపట్టని అధికారులు



ఎలీఫ్ చౌరస్తా వద్ద రోడ్డుపై గుంతలు



ప్రగతినగర్ కమాన్ వద్ద రోడ్డుపై ఏర్పడిన గుంతలు... ఇబ్బందుల్లో వాహనదారులు

నిజాంపేట, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి) : నిజాంపేట కార్పొరేషన్ ప్రగతినగర్ మూడు కోతుల బొమ్మ చౌరస్తా మొదలు కొని ఎలీఫ్ చౌరస్తా తర్వాత నుంచి ప్రగతినగర్ కమాన్ బాచుపల్లికి వెళ్లే మెయిన్ రోడ్డు వరకు అడుగడుగునా రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. ఓ పక్క గుంతలు.. మరోపక్క భారీ వాహనాల రాకపోకలతో దుమ్ము ధూళీ ఎగిసి పడుతోంది. ఈ సమస్యతో ద్విచక్ర వాహనదారులు ఆ రోడ్డు నుంచి ప్రయాణం చేయాలంటేనే బెంబేలెత్తుతున్నారు.

అధికారులు, సిబ్బంది అలక్ష్యం..

ప్రగతినగర్‌లోని మున్సిపల్ కార్యాలయానికి వచ్చిపోయే అధికారులు, సిబ్బంది నిత్యం ఈ రోడ్డు వైపు నుంచే రాకపోకలు సాగిస్తుంటారు. కనీసం ఈ రోడ్డుపై ఏర్పడ్డ గుంతలను పూడ్చించాలనే ఆలోచన కూడా అధికారులకు రావడం లేదా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. దీనికి తోడు ప్రగతినగర్‌లోని మూడు కోతుల సర్కిల్ వద్ద కొద్దిపాటి వర్షం పడినా నీరు గుంతల్లో చేరి ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చించి, ఎలీఫ్ చౌరస్తా వద్ద, సునామీ కేంద్రం చౌరస్తా వద్ద, బాచుపల్లి మెయిన్ రోడ్డులో ఉన్న ప్రగతినగర్ కమాన్ చౌరస్తా వద్ద గుంతలకు పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



ఈఎన్‌టీ ఆస్పత్రి ఎదురు రోడ్డులో ఏర్పడిన గుంతలు , చేరిన వర్షం నీరు



నిఖిలేష్ ఈఎన్‌టీ ఆస్పత్రి రోడ్డు వద్ద ఇది పరిస్థితి



ప్రధాన రోడ్డులో గుంతల నుంచి ఎగిసి పడుతున్న దుమ్ము



నర్సాపూర్ రోడ్డు వెంబడి పేరుకుపోయిన చెత్తాచెదారం

పేరుకుపోతున్న చెత్త.. దుర్వాసనతో అవస్థలు

జీడిమెట్ల, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడలో నర్సాపూర్ రోడ్డు వెంబడి భారీ ఎత్తున చెత్తాచెదారాలు పేరుకుపోయి దుర్వాసన వెదల్లుతోంది. జీహెచ్‌ఎంసీ, టీఎస్ఐఐసీ-ఐలా అధికారుల నిర్లక్ష్యం మూలంగా నిత్యం ఈ రోడ్డుపై ప్రయాణించే వారు దుర్వాసన భరించలేక పోతున్నారు. షాపూర్‌నగర్ నుంచి సూరారం వరకు రోడ్డుపక్కన పెద్దఎత్తున చెత్తకుప్పలు పేరుకుపోయి ఉన్నాయి. ప్రధానంగా జీడిమెట్ల మైలాన్ కంపెనీ ఎదురుగా ఉన్న హనుమాన్ ఆలయం సమీపంలో చెత్తకుప్పలు ఎక్కువ పేరుకుపోయి ఉన్నాయి.

కొన్ని నెలలుగా చెత్త పేరుకుపోయి ఉన్నా అటు ఐలా అధికారులు, ఇటు జీహెచ్‌ఎంసీ శానిటేషన్ అధికారులు కనీసం దీనిని తొలగించడానికి, ఈ దుర్వాసనను అరికట్టడానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరం. దీని మూలంగా ఆలయానికి వస్తున్న భక్తులు ముక్కు మూసుకుని పూజలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. అదే విధంగా నిత్యం వాహనాలపై వచ్చిపోయే వాహనదారులు ఈ సమస్య ఎప్పుడు పరిష్కారమవుతుందని అధికారులను ప్రశ్నిస్తున్నారు. ప్రజాసమస్యలను పట్టించుకుని క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిన జీహెచ్‌ఎంసీ, టీఎస్ఐఐసి-ఐలా ఉన్నతాధికారులు దుప్పుపోతు మీద వర్షం పడ్డట్టు తమ సీట్లకే పరిమితమవుతూ ప్రజా సమస్యలను విస్మరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.